# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 2 | సంచిక: 312 | పేజీలు: 4 | వెల: రూ.3/- | మంగళవారం 18 ఫిబ్రవరి 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


# కొత్త రేషన్ కార్డుల జారీకి సీఎం ఆదేశం

## ఎన్నికల కోడ్ అమల్లో లేని జిల్లాల్లో సత్వర చర్యలు

## అధికారులతో సమీక్షించిన సీఎం రేవంత్



**హైదరాబాద్, ఫిబ్రవరి 17 (ప్రభాత ఉదయం):** ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోలేని జిల్లాలో వెంటనే కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సోమవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో పౌరసరఫరాల శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. రేషన్ కార్డులపై సన్న బియ్యం పంపిణీ, కొత్త కార్డుల జారీపై అధికారులతో చర్చించారు. అలాగే.. ప్రభుత్వం జారీ చేయనున్న కొత్త రేషన్ కార్డులకు సంబంధించి పలు డిజైన్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అర్హులందరికి రేషన్ కార్డులు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. అలాగే.. వచ్చే ఉగాది నుంచి రేషన్ కార్డులపై సన్న బియ్యం పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఒకసారి రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీమళ్లీ దరఖాస్తు చేసుకోవద్దని.. ఈ మేరకు ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. జనవరి 26న కొత్త రేషన్ కార్డుల జారీ పక్రియను తెలంగాణ ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. అయితే, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో కొత్త రేషన్ కార్డుల జారీ పక్రియ ఆగిపోయింది. కొందరికి రేషన్ కార్డులు జారీ చేసి.. మరికొందరికి ఇవ్వకపోవడంతో దరఖాస్తుదారుల్లో అయోమయం నెలకొంది. దీంతో అప్రమత్తమైన సీఎం రేవంత్.. రేషన్ కార్డుల జారీపై కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎమెల్సీ కోడ్ అమల్లో లేని జిల్లాలో వెంటనే రేషన్ కార్డులు జారీ చేయాలని ఆదేశించారు. ఉమ్మడి జిల్లాల ..మిగతా 2లో



# ఇసుక అక్రమ దందాపై కఠిన చర్యలు

## అక్రమార్కులపై చర్యలకు ఆదేశం

## ఇసుక అక్రమాలపై సీఎం రేవంత్ సమీక్ష

**హైదరాబాద్, ఫిబ్రవరి 17 (ప్రభాత ఉదయం):** ఇసుక అక్రమ రవాణాపై కొరడా ఝుళిపించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అక్రమార్కులను వదిలేది లేదని హెచ్చరించారు. అక్రమదందాకు పాల్పడుతున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆదేశంచారు. సోమవారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, ఈ సమస్యపై సమగ్రంగా చర్చించారు. అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అణచివేయాలని సంబంధిత శాఖల అధికారులను సీఎం ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లకు ఉచితంగా ఇసుక సరఫరా అందించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇందుకు తగినంత ఇసుక కావాంటే ముందుగా అక్రమార్కులపై కొరడా ఝుళిపించాలని సీఎం సూచించారు. ఇదిలా ఉండిగా ఇందిరమ్మ పథకం కింద లబ్దిదారులకు రూ. 5 లక్షలు అందించనున్నారు. వాళ్ల ఖర్చును తగ్గించేందుకు ఇసుకను ఉచితంగా అందించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంది. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని విజయవంతంగా అమలు చేయడానికి అక్రమ రవాణా అడ్డుకట్ట తప్పనిసరి అని సీఎం పేర్కొన్నారు. అందుకే, అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపడంతోపాటు, ప్రభుత్వ పథకాలకు అవసరమైన ఇసుక సరఫరా నిరాటంకంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.



## కుంభమేళాలో మంత్రి లోకేశ్ దంపతుల పుణ్యస్నానాలు

### తర్పణాలు వదిలి, వస్త్రాలు దానం చేసిన లోకేశ్

**ప్రయాగరాజ్, ఫిబ్రవరి 17 (ప్రభాత ఉదయం):** కుంభమేళాలో మంత్రి లోకేశ్ దంపతుల పుణ్యస్నానాలు చేశారు.తర్పణాలు వదిలి, వస్త్రాలు దానం చేసారు. కుంభమేళా ముగింపు దశకు వస్తున్న ..మిగతా 2లో

## ఓ పెళ్లి మంటపంలో అరుదైన దృశ్యం

### దండలు మార్చుకున్న కేసీఆర్ దంపతులు



**గజ్వేల్, ఫిబ్రవరి 17 (ప్రభాత ఉదయం):** గజ్వేల్‌లో అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. ఓ పెళ్లికి హాజరైన కేసీఆర్ దంపతులకు అక్కడ అనుకోని ఘటన ఎదురయ్యింది. సోమవారం కేసీఆర్ బర్త్‌డే కావడంతో ..మిగతా 2లో



## వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు

### క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించాలి

### అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు

2

## కేసీఆర్ కొడుకుగా పుట్టడం నా అదృష్టం: కేటీఆర్



**హైదరాబాద్, ఫిబ్రవరి 17 (ప్రభాత ఉదయం):** కారణ జన్ముడు కేసీఆర్ కొడుకుగా పుట్టడం తన పూర్వజన్మ సుకృతమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ కేవలం తనకు మాత్రమే కాదు యావత్ తెలంగాణ జాతికి హీరో అని పేర్కొన్నారు. ఉద్యమం కోసం నడుం బిగించిన నాడు మీడియా లేదు, మద్దతు లేద గుర్తుచేశారు. మీడియా, మనీ, మజిల్ పవర్ లేకుండా తెలంగాణను సాధించిన ఘనత ..మిగతా 2లో

## తిరుపతిలో ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్

### చంద్రబాబు సహా మహారాష్ట్ర, గోవా సీఎంల హాజరు

### మూడు రోజుల కార్యక్రమం



**తిరుపతి, ఫిబ్రవరి 17 (ప్రభాత ఉదయం):** ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ అండ్ ఎక్స్‌పో కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. మూడు రాష్ట్రాల సీఎంలు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించిన ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి శ్రీపాద్ నాయక్, తిరుపతి జిల్లా ఇంఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడుతో పాటు పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కన్వెన్షన్‌కు ప్రధాని నరేంద్ర మోదీ హార్ధిక అభినందనలు తెలుపుతూ రాసిన లేఖను నిర్వాహకులు చదివి వినిపించారు. సోమవారం నుంచి మూడు రోజుల పాటు జరిగే ఈ ఎక్స్‌పో ప్రారంభోత్సవంలో ఏపీ సీఎం చంద్రబాబు, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్, గోవా సీఎం ప్రమోద్ సావంత్ పాల్గొన్నారు. ఈ ఎక్స్‌పోలో భాగంగా నిపుణుల మధ్య ఆలయాలపై చర్చలు, వర్క్‌షాపులు జరగనున్నాయి. టెంపుల్ కనెక్ట్ సంస్థ ఆధ్వర్యంలో అంత్యోదయ ..మిగతా 2లో



## ఢిల్లీ బీజేఎల్పీ సమావేశం 19కి వాయిదా

### సీఎం ఎంపికలో బిజెపి మల్లగుల్లాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17 (ప్రభాత ఉదయం):** ఢిల్లీ బీజేపీ శాసనసభాపక్ష సమావేశం వాయిదా పడింది. సోమవారం జరగాల్సిన బీజేఎల్పీ సమావేశాన్ని అధిష్ఠానం ఫిబ్రవరి 19 వతేదీ మంగళవారానికి వాయిదా వేసింది. దీంతో తదుపరి సీఎం ఎవరన్న విషయం మరింత ఆలస్యం కానుంది. 8ననే ఫలితాలు వచ్చినా సీఎం అభ్యర్థిని ఎంపికచేయడంలో బిజెపి మల్లగుల్లాలు పడుతోంది. సోమవారం ఢిల్లీ నూతన ముఖ్యమంత్రి ఎవరనే విషయానికి ..మిగతా 2లో



## కేసీఆర్ పుట్టినరోజు విద్యార్థులకు పళ్ళు పంపిణీ చేసిన బక్క శ్రీకాంత్

శంషాబాద్, ఫిబ్రవరి 17( ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా మున్సిపల్ టిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు బక్క శ్రీకాంత్ ( టిల్లు ) శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని తొండుపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పళ్ళు బిస్కెట్లు పంపిణీ చేశారు. తెలంగాణ ప్రాంతానికి తరతరాలుగా జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరి పోసి తెలంగాణను సాధించిన కేసీఆర్ 71 వ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు పళ్ళు పంపిణీ చేసినట్లు శ్రీకాంత్ తెలిపారు. చరిత్ర ఉన్నంతకాలం కేసీఆర్ చరిత్రలో నిలిచి ఉంటారని అన్నారు. పదేళ్ల కాలంలో తెలంగాణను సర్వతోముఖాభివృద్ధి చేసిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందని బక్క శ్రీకాంత్ పేర్కొన్నారు.



## కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు జరిపిన టిఆర్ఎస్ నాయకులు

శంషాబాద్. ఫిబ్రవరి 17( ప్రభాత ఉదయం)తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన సందర్భంగా శంషాబాద్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలొ అట్టహాసంగా పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. మోహన్ రావు మాట్లాడుతూ... కొత్తగా ఏర్పడిన రాష్ట్రాన్ని భారతదేశపటంలో మొదటి వరుసలో నిలబెట్టిన వ్యక్తి అని కొనియాడారు రాష్ట్రం లోని ప్రతి యువత కేసీఆర్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు . ఈ కార్యక్రమం లో డిసిసిబి డైరెక్టర్ బి సతిష్. పెద్ద షాపూర్ మాజీ సర్పంచ్ టిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు దేవులపల్లి సత్యనారాయణ గౌడ్. పార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా నాయకులు , దీపామల్లేష్ ,రాజేందర్, హనమంతు ,వెంకట్ రెడ్డి ,చక్రధర్ రెడ్డి మంచర్ల శ్రీనివాస్, గుంటి చరణ్, కుమ్మరి రాజు, పరంధములు, రమేష్ గౌడ్ రాజు నాయక్ ,మహేష్ యాదవ్ కొమ్ము గోపాల్ , లక్ష్మన్ నాయక్ , గిరి గౌడ్ , డి శ్రీను, క్రాంతి, రాఘవేందర్ రెడ్డి శ్రీకాంత్ యాదవ్ జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ కొడుకుగా పుట్టడం నా అదృష్టం: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి...

కేసీఆర్‌కే దక్కుతుందని చెప్పారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఉద్యమాన్ని నడిపారు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. కేసీఆర్ 71వ జన్మదినం సందర్భంగా హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలిలో విపక్ష నేత మధుసూధనా చారి, ఎమ్మెల్యే హరీశ్ రావు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణను స్వప్నించి సాకారం చేసిన మహోన్నతుడు కేసీఆర్ అని చెప్పారు. రాష్ట్రంలో ఎవరిని కదిపినా మళ్లీ కేసీఆర్ రావాలంటున్నారని వెల్లడించారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలనే లక్ష్యంతో అందరం కలిసి పనిచేద్దామన్నారు. కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ జాతిది వీరోచితమైన చరిత్ర అని మండలిలో విపక్ష నేత మధుసూదనా చారి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఎంతో నష్టపోయిందని చెప్పారు. ఈ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని చూసి కేసీఆర్ చలించిపోయారని తెలిపారు. తెలంగాణ ఏర్పాటును అడ్డుకునేందుకు ఎన్నో కుట్రలు జరిగాయని వెల్లడించారు. స్వరాష్ట్ర ఏర్పాటు తర్వాత కేవలం ఏడాదిలో దేశం మొత్తం మనవైపు చూసేలా తయారు చేశారని చెప్పారు. తెలంగాణను ఆకాశమంత ఎత్తుకు తీసుకెళ్లిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. కేసీఆర్ సత్తా ఏంటో చంద్రబాబు, వైస్సార్‌కు తెలుసని వెల్లడించారు.

### కేసీఆర్ అంటే నాలుగుకోట్ల మంది ప్రజల భావోద్వేగం : హరీశ్‌రావు



కేసీఆర్ అంటే నాలుగు కోట్ల మంది ప్రజల భావోద్వేగమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్‌కు తెలంగాణకు ఉన్న బంధం పేగు బంధమని చెప్పారు. కేసీఆర్ ది తెలంగాణ ప్రజలది తల్లీబిడ్డల బంధమని తెలిపారు. 1969 మలిదశ ఉద్యమ సమయంలో కేసీఆర్ వయసు 15 ఏండ్లని, అప్పుడే జై తెలంగాణ అని నినదించిన నాయకుడని చెప్పారు. వేల గంటల మేధోమథనం తర్వాత కేసీఆర్ తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టారన్నారు. తెలంగాణ కోసం అన్ని పదవులు త్యాగం చేసిన నాయకుడని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ లాంటి ఎంతోమంది మేధావులు కేసీఆర్ వెంట నడిచారన్నారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ను ఎన్నో రకాలుగా వేధించారని చెప్పారు. తెలంగాణ వచ్చిందంటే కేసీఆర్ మొండి పట్టుదలే కారణమని తెలిపారు.

## ఓ పెళ్లి మంటపంలో అరుదైన దృశ్యం

మొదటి పేజీ తరువాయి...

నిర్వాహకులు దండలు తెచ్చి ఇవ్వడంతో కేసీఆర్ దంపతులు పరస్పరం మార్చుకున్నారు. ఇకపోతే కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఎర్రవెల్లిలోని తన ఫామ్ హౌస్ కు అభిమానులు, పార్టీ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డితో పాలు పలువురు కీలక నేతలు కేసీఆర్ ను కలవడానికి వచ్చారు. కేసీఆర్ ను కలిసి బర్త్ డే విషెస్ చెప్పారు. భారీగా తరలివచ్చిన అభిమానులకు కేసీఆర్ ఫామ్ హౌస్ బాల్కనీ నుంచి అభివాదం తెలిపారు. కేసీఆర్ ఇవాళ ఫిబ్రవరి 17న 71వ పుట్టిన రోజు జరుపుకుంటున్న సంగతి తెలిసిందే.. కేసీఆర్ కు సీఎం రేవంత్ రెడ్డి స్పెషల్ గా బర్త్ డే విషెస్ చెప్పారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని కోరారు. మంత్రి పొన్నం, ఏపీ డిప్యూటీ సీఎం పవన్, ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్, మంత్రి నారా లోకేష్ కేసీఆర్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో కూడా కేసీఆర్ బర్త్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు బీఆర్ఎస్ నేతలు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలు పాల్గొన్నారు. హరీశ్ రావు, కేటీఆర్,తలసాని పలువురు నేతలు 71 కిలోల కేక్ కట్ చేశారు.

# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు

హైదరాబాద్, ఫిబ్రవరి 17 (ప్రభాత ఉదయం): రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో ఎక్కడా మంచినీటి సమస్యరాకుండా చూడాలని సాగు,తాగునీటిపై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు జారీచేశారు. ఎండాకాలంలో ఎక్కడా తాగు,సాగునీటి సమస్య రావొద్దని..ప్రణాళిక ప్రకారం అధికారులు ముందుకెళ్లాలని ఆదేశించారు. ఎండలు పెరిగే కొద్దీ గడ్డు పరిస్థితులు తలెత్తుతాయి..రాబోయే 3 నెలలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు క్షేత్ర స్థాయికెళ్లి పరిస్థితులను అంచనా వేయాలని చెప్పారు. పంటలు ఎండిపోకుండా ముందే జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు సీఎం రేవంత్. కొత్త రేషన్ కార్డులు జారీ, తాగు, సాగునీరు, ఇసుక అక్రమ రవాణాపై సీఎం రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని జలాశయాల్లో నీటి నిల్వలపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు.ప్రాజెక్టుల్లో నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాల వారీగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. శ్రీశైలం,నాగార్జున సాగర్ వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు రేవంత్. నిర్ణీత కోటా కంటే ఏపీ ఎక్కువ నీటిని తరలించకుండా చూడాలి.. దీని టెలిమెట్రీ విధానం అమలు చేయాలని ఆదేశించారు. టెలిమెట్రీ విధానానికి అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందన్నారు. రాష్ట్రంలోని ఇసుక రీచ్‌లలో వెంటనే తనిఖీలు చేపట్టాలని సీఎం రేవంత్.. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని సంబంధిత శాఖ అధికారులకు చెప్పారు. ఓవర్ లోడ్, అక్రమ రవాణాపై విజిలెన్స్ దాడులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## కొత్త రేషన్ కార్డుల జారీకి సీఎం ఆదేశం

మొదటి పేజీ తరువాయి...

వారీగా చూస్తే.. ఖమ్మం, నల్లగొండ, వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలో మాత్రం ఎన్నికల కోడ్ అమల్లో లేదు. సీఎం ఆదేశాలతో ఈ మూడు జిల్లాల్లో రేషన్ కార్డుల జారీ పక్రియ షురూ కానుంది. తెలంగాణ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించి కమిషనర్ శాసనాలు ఇవ్వడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. రేషన్ కార్డుల జారీ పక్రియ అర్హులందరికీ అందుబాటులోకి రానివ్వాలని, ఈ పక్రియ త్వరగా ప్రారంభించమని ఆయన్ని కోరారు. ఈ సమీక్షలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి , ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్న జిల్లా కేంద్రాలు మినహాయించి మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ వంటి జిల్లాల్లో కొత్త రేషన్ కార్డుల జారీ పక్రియను ప్రారంభించనున్నారు. రేషన్ కార్డుల తొలగింపు విధానంలో ఎన్నికల కోడ్ ఉనికి చాలా సమయానికి మలచేందుకు గమనించి, మొదటి సారి ఎంపిక చేయడానికి ప్రత్యుత్తరంగా జారీ లో తిరుగుబాటు పనిలో దీర్ఘ కార్యక్రమాలు ఉండాయి.

## కుంభమేళాలో మంత్రి లోకేశ్ దంపతుల పుణ్యస్నానాలు

మొదటి పేజీ తరువాయి...

క్రమంలో వీరు ప్రయాగ్‌రాజ్‌కు చేరుకుని వేకువ జామునే స్నానాలు ఆచరించారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాలో కోట్లాది మంది భక్తులు పాల్గొన్నారు. త్రివేణి సంగమంలో కోట్లాది మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. ప్రధాని మోదీ నుంచి వీఐపీలు, ప్రముఖులు, సామాన్య ప్రజలు ఇలా ఎంతో మంది పుణ్యస్నానాలు చేశారు. తాజాగా ఏపీ విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దంపతులు కూడా మహాకుంభమేళాలో పాల్గొన్నారు. త్రివేణి సంగమం షాహి స్నానఘట్టంలో సాంప్రదాయబద్ధంగా స్నానాన్ని ఆచరించి గంగాదేవికి పూజలు చేసి, హారతులు ఇచ్చారు. ఆపై పితృదేవతలను స్మరించుకుంటూ బ్రాహ్మణులకు వస్త్రదానం చేశారు. పూర్వీకులకు మోక్షమార్గాన్ని ప్రసాదించాలంటూ గంగాదేవిని ప్రార్థించారు. కుంభమేళా ప్రాంగణంలో ప్రతిధ్వనించే కీర్తనలు, నదీ సంగమం వద్ద పవిత్ర పూజల మధ్య ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో లోకేష్ దంపతులు మమేకమయ్యారు. మహా కుంభమేళా ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాదు.. ఇది భారతదేశ సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వం. నమ్మకం, ఆచారాలు, ఆధ్యాత్మిక జ్ఞానంతో ముడిపడి ఉన్న శక్తిమంతమైన వేడుక. మానవత్వం, ఆధ్యాత్మికత మధ్య సంబంధాన్ని, లోతుగా నాటుకుపోయిన భారతజాతి విలువలను ప్రతిబింబిస్తుంది. పవిత్ర నదుల్లో ఆచరించే స్నానం, దానం, హృదయ పూర్వకమైన భక్తి మోక్ష మార్గాన్ని చూపిస్తాయని కోట్లాదిమంది నమ్మకం. కుంభమేళాలో స్నానాలు, పూజాధికాల అనంతరం లోకేష్ దంపతులు కాశీ విశ్వేశ్వరుని ఆలయాన్ని సందర్శించేందుకు వారణాసి వెళ్లారు. కాగా.. జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా ఫిబ్రవరి 26న ముగియనుంది. దాదాపు 45 రోజుల పాటు సాగే మహాకుంభమేళా ప్రారంభమైనప్పటి నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు తరలివెళ్తున్నారు. కోట్లలో భక్తులు త్రివేణీ సంగమంలో స్నాణాలు ఆచరిస్తున్నారు. మహాకుంభమేళా ప్రారంభమైనప్పటి నుంచి గత శుక్రవారం వరకు త్రివేణి సంగమంలో స్నానమాచరించిన భక్తుల వివరాలను యూపీ ప్రభుత్వం ప్రకటించింది. రికార్డు స్థాయిలో ఏకంగా 50 కోట్ల మంది భక్తులు స్నానమాచరించారని ఇది చరిత్రలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక తీర్థయాత్రగా యూపీ సర్కార్ పేర్కొంది.


## బాలాజీనగర్ డివిజన్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు




కూకట్‌పల్లి, ఫిబ్రవరి 17 (ప్రభాత ఉదయం) భారత రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బాలాజీనగర్ డివిజన్ పార్టీ కార్యాలయం వద్ద మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్ తో కలిసి కేక్ కట్టింగ్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం కెపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్ వన్ లో గల శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి కేసీఆర్ జన్మదినం సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఉద్యమ కాలమైనా, పరిపాలనా ప్రస్థానమైన, నిత్యం తెలంగాణనే శ్వాసించిన నేత అని, రాష్ట్రం కోసం ఢిల్లీ గద్దెనే ఎదిరించి, ఆత్మగౌరవ పతాకాన్ని ఎగరేసిన ధీశాలి, ప్రజల కోసం పోరుగళమై గర్జించే బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు అనితా శ్రీపాద, అశోక్ భూమండ్ల, సప్పిడి శ్రీనివాస్ రావు, అంజి గౌడ్, యాదుల్, దుగూరి ప్రకాష్, భాస్కర్ రావు, బందెప్ప, జిమ్ గోపాల్, మోహన్ రావు, ఏజాజ్, శ్రీనివాస్, అనితా, జ్యోతి, సావిత్రి, భవాని, ముత్యాపాగ శ్రీనివాస్, శివాజీ యువ మండలి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

### కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్



కూకట్‌పల్లి, ఫిబ్రవరి 17 (ప్రభాత ఉదయం) నిరుపేదలకు ఎల్లప్పుడు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా ఉంటుందని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు.కూకట్‌పల్లి నియోజక వర్గం లో నివాసం ఉండే చౌక్కారపు.లక్ష్మి భర్త చొక్కారపు వెంకటేశ్వరరావు, లక్ష్మి కి 2023లో జరిగిన ప్రమాదం వల్ల చందానగర్ లోని మెడికోవర్ హాస్పటల్ లో చికిత్స పొందారు. వైద్యులు శస్త్ర చికిత్స చేసి లక్ష్మీ కుడి కాలు తొలగించారు. చికిత్స అనంతరం కూకట్ పల్లి లోని గోట్టిముక్కల వెంకటేశ్వరరావు కార్యాలయం ఆయనను సంప్రదించగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిది కి దరఖాస్తు చేయించారు. వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 60,000 రూపాయలు మంజూరయ్యాయి. ఈ చెక్కును బండి రమేష్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వేంకటేశ్వర రావు శ్రీకాంత్ ముదిరాజ్ కి అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ కి, గొట్టిముక్కల వేంకటేశ్వర రావు కి కృతజ్ఞతలు తెలియజేశారు.



## నేడు రాజేంద్రనగర్‌లో విద్యుత్ సరఫరాల అంతరాయం

రాజేంద్రనగర్ ఫిబ్రవరి 17(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమత్ల నిమిత్తం మంగళవారం సరఫరాల అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు చింతల్ మెట్, బాసిత్ బాబా, ఎం ఎం పహాడి, కుంట, ఇమాద్ నగర్, సులేమాన్ నగర్ పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

## ఢిల్లీ బీజేఎల్పీ సమావేశం 19కి వాయిదా

మొదటి పేజీ తరువాయి...

తెరపడుతుందని అంతా భావించారు. కాగా, ఢిల్లీ పార్టీ కార్యాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు జరగాల్సిన సమావేశం వాయిదా పడింది. దీంతో నూతన సీఎంపై ఉత్కంఠ కొనసాగుతున్న వేళ మరో రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఫిబ్రవరి 19న జరిగే సమావేశంలో బీజేఎల్పీ నేతను ఎన్నుకోనున్నారు. ఈ సమావేశంలో నూతనంగా ఎన్నికైన 48 మంది బీజేపీ ఎమ్మెల్యేలు పాల్గొననున్నారు. అలాగే కమలం పార్టీ ఎంపీలు సైతం హాజరుకానున్నారు. బీజేఎల్పీ నేత ఎన్నిక తర్వాత ఎమ్మెల్యేలు లెఫ్టినెంట్ గవర్నర్‌ను కలవనున్నారు. ఇప్పటికే ఢిల్లీ ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం కోర్డినేటర్లుగా వినోద్ తావ్డే, తరుణ్ చుగ్‌లను బీజేపీ అధిష్ఠానం నియమించింది. మరోవైపు ఫిబ్రవరి 20న ముఖ్యమంత్రి, మంత్రివర్గ ప్రమాణ స్వీకారానికి తేదీ సైతం ఖరారు చేసింది. కాగా, ఢిల్లీ ముఖ్యమంత్రి రేసులో పర్వేష్ వర్మ(న్యూ ఢిల్లీ), రేఖా గుప్తా (షాలిమార్ బాగ్), విజేందర్ గుప్తా (రోహిణి), సతీష్ ఉపాధ్యాయ్ (మాల్వీయా నగర్), ఆశిష్ సూద్ (జనక్‌పురి), పవన్ శర్మ (ఉత్తమ్ నగర్), అజయ్ మహావార్ (ఘోండా) ఉన్నారు. ఏడాది ఫిబ్రవరి 5న జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగరవేసిన సంగతి తెలిసిందే. దాదాపు 27 ఏళ్ల తర్వాత కమలం పార్టీ అక్కడ అధికారంలోకి రానుంది. మొత్తం 70 అసెంబ్లీ స్థానాల్లో 48 స్థానాలను బీజేపీ కైవలం చేసుకుంది. ఆమ్ ఆద్మీ పార్టీ కేవలం 22 స్థానాలకే పరిమితమైంది. ఆ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్‌తోపాటు పలువురు కీలక నేతలు ఓటమి పాలయ్యారు. కాగా, ప్రస్తుతం ఢిల్లీ సీఎం ఎవరనే విషయం ఉత్కంఠ కొనసాగుతోంది.

## తిరుపతిలో ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్

మొదటి పేజీ తరువాయి...

ప్రతిష్ఠాన్ సహకారంతో తిరుపతిలోని ఆశ కన్వెన్షన్ సెంటర్‌లో అంతర్జాతీయ దేవాలయాల సమావేశ ఎక్స్‌పో కొనసాగనుంది. దేవాలయాల నిర్వహణలో ఉత్తమ పద్ధతులను తెలియజేసే ఈ ప్రత్యేక జ్ఞాన పంచన కార్యక్రమంలో నిపుణుల నేతృత్వంలో చర్చలు, ప్రదర్శనలు, వర్క్‌షాపులు, మాస్టర్‌క్లాసులు- టెంపుల్ టాక్స్ జరగనున్నాయి. 58 దేశాల నుంచి హిందూ, సిక్కు, బౌద్ధ, జైన మతాల భక్తి సంస్థల ప్రతినిధులు పలువురు పాల్గొంటారు. ఎఃఉఅచీ ద్వారా 58 దేశాల్లో 1,581 దేవాలయాలను ఒకే వేదికపై అనుసంధానించడం ఈ కార్యక్రమం ద్వారా చేపట్టనున్నారు. ఈ కన్వెన్షన్‌లో పునరుత్పాదక ఇంధనం, దేవాలయ పాలన, దేవాలయ ఆర్థిక వ్యవస్థ, స్మార్ట్ టెంపుల్ పరిష్కారాలు వంటి అంశాలపై సెమినార్లు నిర్వహిస్తారు.

# రాజేంద్రనగర్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు


రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న పోరెడ్డి ధర్మా రెడ్డి, వి. ప్రీతమ్ తదితరులు


చిన్నారులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఎస్ వెంకటేష్, అక్కెమ్ రాఘవేందర్ యాదవ్ తదితరులు

ఉప్పర్ పల్లిలో బీఆర్ఎస్ జెండా ఎగుర వేస్తున్న పోరెడ్డి ధర్మారెడ్డి తదితరులు



బుద్వేల్, ఫిబ్రవరి17(ప్రభాత ఉదయం): తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ లో బీఆర్ఎస్ నాయకులు పాఠశాలల్లో, ఆసుపత్రిలలో పండ్లు పంపిణీ చేశారు. ఉప్పర్ పల్లి లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణలో పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొరెడ్డి ధర్మారెడ్డి, ఎస్.వెంకటేశ్, అక్కెం రాఘవేం దర్ యాదవ్. వి.ప్రీతమ్ రాజ్ , వీర్లపల్లి నవీన్, మంజుల, సుల్తానా, తదితరులు పాల్గొన్నారు.




## ప్రజావాణి సమస్యలు సత్వరమే పరిష్కరిస్తాం

### డిప్యూటీ కమిషనర్ రవికుమార్

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 17(ప్రభాత ఉదయం) ప్రజా వాణిలో ప్రజల నుండి స్వీకరించిన సమస్యలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకుంటారని రాజేంద్ర నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కే రవికుమార్ అన్నారు. సోమవారం సర్కిల్ కార్యాలయంలో ప్రజల నుంచి వివిధ విభాగాల సమస్యల వినతి పత్రాల స్వీకరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ రవికుమార్ మాట్లా డుతూ... పారిశుద్ధ్య, వీధి దీపాల సమస్యలపై ఫిర్యాదులు వచ్చాయని వాటిని అధికారులు పరిష్కరిస్తారన్నారు.

## పోలీసుల స్వాధీనం చేసుకున్న పందెం కోళ్ళకు వేలం పాట

### రూ 16.65లక్షలు పలికిన పందెం కోళ్ళు

బుద్వేల్, ఫిబ్రవరి17 (ప్రభాత ఉదయం) : మొయినాబాద్ మండలం తోలుకట్ట లోగల ఎమ్మెల్సీ పోచారం శ్రీనివాస్ రెడ్డి ఫామ్ హౌజ్ లో ఇటీవల పట్టుకున్న 81 పందెం కోళ్లను సోమవారం రాజేం ద్రనగర్ 13వ అడిషనల్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ న్యాయమూర్తి అంకిత్ సర్వ వేలం పాట వేశారు. ఈ వేలం పాటలో 81 పందెం కోళ్లకు రూ. 16,65, 000లు పలికింది. వివరాలలోకి వెళితే... ఈ నెల 11న తోలుకట్టలో ఎమ్మెల్సీ పోచారం శ్రీనివాస్ రెడ్డి కి చెందిన ఫామ్ హౌజ్ లో కోడి పందాళ్లు జరుగుతున్న స్థావరంపై దాడి చేసి 84 పందెం కోళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. ఆ పందెం కోళ్లను తొమ్మిది గ్రూపులుగా చేసి సోమవారం వేలం వేశారు. మొదటి రౌండ్ లో 49.6 కిలోల బరువున్న 9 పందెం కోళ్ళకు రూ. 15వేల చొప్పున ఒక్కొక్క కోడికి వేలం వేయగా రూ.2.50 లక్షలకు శ్రీనివాస్ రావు అనే వ్యక్తి తీసుకున్నారు. రెండవ రౌండ్ లో 9 పందెం కోళ్లకు రూ. 14వేలు ఒక్క కోడి చొప్పున వేలం చేశారు. 9 కోళ్లను 3.75 లక్షలకు రవికాంత్ రెడ్డి తీసుకున్నారు. మూడవ రౌండ్ లో 9 పందెం కోళ్లకు రూ. 15వేల చొప్పున ఒక్కొక్క కోడికి వేలం వేయగా రూ.115లక్షలకు రవికాంత్ రెడ్డి తీసుకున్నారు. నాలుగో రౌండ్ లో 10 పందెం కోళ్లకు రూ.15వేల చొప్పున వేలు వేయగా 1,30వేలకు సతీష్ తీసుకున్నారు. ఐదవ రౌండ్ లో 10 కోళ్ళకు రూ.1,80లక్షలు. అరవ రౌండ్ లో 10 కోళ్లకు రూ. 15వేల చొప్పున ఒక్కొక్క కోడికి వేలం వేయగా రూ.1,15లక్షలకు రవికాంత్ రెడ్డి తీసుకున్నారు. నాలుగో రౌండ్ లో 10 పందెం కోళ్లకు రూ.15వేల చొప్పున వేలం వేయగా రూ .1,30 లక్షలకు సతీష్ తీసుకున్నారు. ఐదవ రౌండ్ లో 10 కోళ్లకు రూ.1.80లక్షలు, ఆరవ రౌండ్ లో 10 కోళ్లకు రూ.1,92లక్షలు, ఏడవ రౌండ్ లో 10 కోళ్లకు రూ.1,71 లక్షలు. ఎనిమిదవ రౌండ్ లో 10 పందెం కోళ్లకు రూ.1.10లక్షలు, తొమ్మిదవ రౌండ్ లో నాలుగు పందెం కోళ్లకు రూ.1.42 లక్షలు పలికింది. వీటిలో మూడు కోళ్లు మరణించినట్లు న్యాయవాదులు తెలిపారు. ఈ కేసులో 64 మందిని అరెస్ట్ చేసి స్టేషన్ బెయిల్ ఇచ్చారు. మూడు కోళ్ల మరణించగా వాటికి పోస్టుమార్ధం చేసి కోర్టుకు మె యినాబాద్ పోలీసులు నివేదిక అందజేశారు. వేలం పాట లో వచ్చిన రూపాలయలను కోర్టులో డిపాజిట్ చేశారు.



## రాజేంద్రనగర్‌లో ద్రాక్ష మేళ


ద్రాక్ష మేళలో పాల్గొన్న శాస్త్ర వేత్తలు

బుద్వేల్, ఫిబ్రవరి17(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ లోని ద్రాక్ష పరిశోధన స్థానంలో సోమవారం గ్రేప్ ఫెస్టివల్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ద్రాక్ష రైతుల సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ దండ రాజిరెడ్డి, ప్రఖ్యాత ద్రాక్ష నిపుణులు డాక్టర్ ఎస్ డీ శిఖామణి, పద్మశ్రీ చింతల వెంకట్ రెడ్డి లు హాజరైనారు. ఈ కార్యక్రమంలో ద్రాక్ష పంటలో ఎదురౌతున్నటువంటి సవాళ్లు, వాటి యాజమాన్య పద్దతులపై చర్చించడం జరిగింది. ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకుంటు మార్కెట్ డిమాండ్ ను అనుసరించి రకాలను ఎంచుకొని లాభపడవలెనని సూచించారు. ద్రాక్ష పంటలో మానవ రహిత ట్రాక్టర్ వినియోగం కోసం భారత ప్రభుత్వ ఆధ్వర్యంలో సీడీఏసీ సంస్థతో సంయుక్తంగా జరుగుతున్నటువంటి పరిశోధన వివరాలను రైతులకు తెలియజేశారు. 40 రకాల ద్రాక్ష రకాలను ఈ ప్రదర్శనలో ఉంచారు. కార్యక్రమంలో ఉద్యాన విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు డాక్టర్ ఎభగవాన్, డాక్టర్ డి.లక్ష్మీనారాయణ. డాక్టర్ జి.సురేశ్ కుమారెడ్డి, డాక్టర్ కె. వెంకట రమేశ్, డాక్టర్ కె.ప్రభావతి లు పాల్గొన్నారు.

## వ్యవసాయ వర్శిటీ-ఐఐఆర్ఆర్‌ల మధ్య అవగాహన ఒప్పందం


అవగాహన ఒప్పందం కార్యక్రమంలో పాల్గొన్న ఇరు సంస్థల అధికారులు

బుద్వేల్, ఫిబ్రవరి17(ప్రభాత ఉదయం): భారతీయ వరి పరిశోధనా సంస్థ (ఐఐఆర్ఆర్), ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయాల మధ్య సోమవారం అవగాహన ఒప్పందం కుదిరింది. రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో జరిగిన 'కార్యక్రమంలో విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జీఈసిహెచ్ విద్యాసాగర్, ఐఐఆర్ఆర్ సంచాలకులు డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం, వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ అల్దాస్ జానయ్య సమక్షంలో అవగాహన ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జానయ్య మాట్లాడుతూ. వాతావరణ మార్పులకనుగుణంగా వ్యవసాయ పరిశోధనలు, ప్రాధాన్యత పద్ధతిలో చేపట్టాలన్నారు. వరి లో ఉత్పత్తి, ఉత్పాదకతల పెంపుతో పాటు రైతులకు. వినియోగదారులకు కూడా ప్రయోజనాలు కలిగించే విదగా ఇరు సంస్థలు కలసి పనిచేయాలన్నారు.

## బర్డ్ ఫ్లూ నుంచి కోళ్ల పరిశ్రమను కాపాడటానికి పరిశోధనలు జరగాలి


శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న శాస్త్రవేత్తలు బర్డ్ ఫ్లూ

బుద్వేల్, ఫిబ్రవరి17(ప్రభాత ఉదయం): బర్డ్ ఫ్లూ ద్వారా కోళ్ల పరిశ్రమ ఎదుర్కొంటున్నటువంటి తీవ్ర సమస్యనుంచి కాపాడటానికి పశువైద్య విశ్వవిద్యాలయంలోని కోళ్ల శాస్త్ర విభాగం శాస్త్రవేత లు పరిశోధనలు చేయాలని రాష్ట్ర పశుసంవర్ధక, వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ బిగోపి అన్నారు. రాజేంద్రనగర్ పశు వైద్య కళాశాలలో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) సహకారంతో 10 రోజుల పాటు నిర్వహించనున్న స్వల్పకాలిక శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. కోళ్ల ఉత్పత్తుల అభివృద్ధి. సవాళ్లను ఎదుర్కోవడం ఎలా అనే అంశంపై ఈ శిక్షన కొనసాగుతుందన్నారు. కోళ్ల పెంపకం పరిశ్రమను సహకార వ్యవస్థగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. పెరటి కోళ్ల పెంపకం ద్వారా అధిక లాభాలు వచ్చేటట్లు చూడాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పీవీ నర్సింహ్మారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ శరత్ చంద్ర , డీన్ ఫ్యాకల్టీస్ డాక్టర్ ఉదయ్ కుమార్, పశు వైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ డి.మాదురి లు పాల్గొని ప్రసంగించారు. పది రోజుల కోర్సు డైరెక్టర్లు డాక్టర్ దైద క్రిష్ణ, డాక్టర్ దాసరి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.


శివరాంపల్లిలో ఏర్పాటు చేసిన డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహం

## నేడు శివరాంపల్లిలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ

రాజేంద్రనగర్, ఫిబ్రవరి17(ప్రభాత ఉదయం): తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో శివరాంపల్లిలోని రాజేంద్రనగర్ విద్యుత్ డివిజనల్ కార్యాలయం ఆవరణలో ఈ నెల 18న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. అందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ రాష్ట్ర నాయకులు దాసరి శ్యామ్ మనోహర్. కె.చంద్రయ్య, రమేశ్ మేడి, ఎన్.సోమ్లు, పి.ఆనంద్ బాబు తో పాటు పలువురు నాయకులు హాజరౌతారని నిర్వాహకులు తెలిపారు.


చిన్న అనంతగిరి శివాలయంలో శివరాత్రి ఉత్సవాల పోస్టర్‌ను విడుదల చేస్తున్న ప్రణవభక్త సమాజం ప్రతినిధులు

## శివరాత్రి ఉత్సవాలు భక్తుశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తాం

### ప్రణవభక్త సమాజం అధ్యక్షులు మోంద్ర నర్సింహా

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 17(ప్రభాత ఉదయం) చారిత్రాత్మక చిన్న అనంతగిరి శివాలయం లో శివరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తామని శ్రీ ప్రణవ భక్త సమాజము హైదర్ గూడ అధ్యక్షులు మోంద్ర నర్సింహ అన్నారు. సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ చిన్న అనంతగిరి శివాలయంలో శివరాత్రి ఉత్సవాల పోస్టర్ ను ప్రణవభక్త సమాజం ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సమాజం ప్రధాన కార్యదర్శి పుస్తకాల అశోక్ , ఉపాధ్యక్షులు బర్ల మల్లారెడ్డి , కోశాధికారి ఎస్. బీ.హరినాథ్ , ముఖ్య సలహాదారులు నారగూడెం మల్లారెడ్డి , ప్రచార కార్యదర్శులు సాబాద విజయ్ కుమార్, మోంద్ర ఐలయ్య, కార్యవర్గ సభ్యులు ఎస్ జయానంద్ రెడ్డి, పెంటల సుధాకర్ రెడ్డి,మ్యాడం రాము, సోమారం సురేందర్, ఎల్ వెంకటేష్ సాబాధ ఆనంద్, రావుల జగన్, ఏం రాజు పాల్గొన్నారు.


లక్ష్మీగూడలో కేసీఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేస్తున్న మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్

## లక్ష్మీగూడలో ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 17(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని లక్ష్మీగూడలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు బి ఆర్ ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. సోమవారం మాజీమంత్రి, మహేశ్వరం శాసన సభ్యురాలు పి సబితా ఇంద్రారెడ్డి, యువ నాయకుడు కార్తీక్ రెడ్డి నాయకత్వంలో రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ నాయకులు కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన పురస్కరించుకొని లక్షల రూపాయల ఖర్చు పెట్టి బ్యానర్లు వేస్తే తెల్లవారుజామున వచ్చే దొంగల్లా తెల్లవారకముందే చించి వేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కేసీఆర్ కంటే కేసీఆర్ బ్యానర్లు చూస్తూనే భయం పుట్టిందని అర్థమవుతుందన్నారు. ఈ తుగ్లక్ పాలన ఎక్కువ రోజులు నడవదని కాంగ్రెస్ పార్టీ పార్టీ నాయకులే మిమ్మల్ని ఇంటికి పంపే రోజు దగ్గర్లోనే ఉందన్నారు. రాబోయే రోజులలో ప్రజలే కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్తారని రాజేంద్రనగర్ ఇన్చార్జ్ యువ నాయకుడు కార్తీక్ రెడ్డి మండిపడ్డారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజల తరఫున తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ బ్యానర్లు చింపిన వారిపై తగిన చర్య తీసుకోవాలని మైలర్ దేవ్ పల్లి ఇన్స్పెక్టర్ కు రియాక్ట్ చేయడం జరిగిందని మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ తెలిపారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు నోముల రాము యాదవ్, రాఘవేందర్ యాదవ్, రాజేష్ యాదవ్, అరుణ్ ముదిరాజ్ ,ఈశ్వర్, సురేష్ భాస్కర్, కార్తీక్ ముదిరాజ్, మల్లేష్ ,అశోక్ కుమార్, రాజు రాయుడు, శ్రీకాంత్, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలలో పాల్గొన్న అధికారులు

## దివంగత డాక్టర్ అశ్విని పేరుతో గోల్డ్ మెడల్ ఇస్తాం

### రైతు కమిషన్ సభ్యుడు రాములు నాయక్

బుద్వేల్, ఫిబ్రవరి17(ప్రభాత ఉదయం): గత సంవత్సరం ఖమ్మంలో వచ్చిన వరదలలో తం డ్రితో పాటు కొట్టుకుపోయిన డాక్టర్ అశ్విని పేరుతో గోల్డ్ మెడల్ ఇవ్వడానికి తాను కావాల్సిన రూ. 5లక్షలను ఇస్తానని మాజీ ఎమ్మెల్సీ, అగ్రికల్చరల్ కమిషన్ సభ్యుడు రాములు నాయక్ ప్రకటించారు. సోమవారం రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం లో సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాములు నాయక్ మాట్లాడుతూ., ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం లో చదువుకుని శాస్త్రవేత్తగా ఎదగడటంతో పాటు వర్శిటీ లో ఆరు గోల్డ్ మెడల్స్ ను సాదించిన డాక్టర్ అశ్విని ని మరిచిపోలేమన్నారు. కేంద్ర ప్రభుత్వ సునలో ఉద్యోగం పొందిన ఆమె గత సంవత్సరం ఖమ్మంలో వచ్చిన వరదలలో తండ్రితో పాటు కొట్టుకుపోయిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ సుర్య ధను జయ్, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాకర్ అల్దాస్ జానయ్య, రిజిస్ట్రార్ డాక్టర్ సీహెచ్ విద్యాసాగర్, డీన్ పీజీ స్టడీస్ డాక్టర్ కె.బి ఈశ్వరీ. డాక్టర్ బాలాజీ నాయక్ , డాక్టర్ మాలోత్ రమేష్ నాయక్ తో పాటు పలువురు అధ్యాపకులు, విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు. సేవాలాల్ మహరాజ్ సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.



# నూతన మండలాలు ఏర్పాటు చేయాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి17(ప్రభాత ఉదయం) జిల్లాలో పరిపాలన సౌలభ్యం కొరకు గద్వాల నియోజకవర్గంలో మరో ఐదు కొత్త మండలాలను, అలంపూర్ నియోజక వర్గంలో రెండు నూతన మండలాలను ఏర్పాటు చేయాలని నాయకులు కలెక్టర్లను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రజలకు సమర్థవంతమైన పాలన అందించాలని అఖిల పక్షం కమిటి నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ ను అఖిలపక్షం నాయకులు, ప్రజలు కలిసి నూతన మండలాల ఏర్పాటు చేయాలని వినతిపత్రం లో పేర్కొన్నారు . ఉప్పేర్, నందిన్నె, చింతరేవుల డ్యాం పూడూరు, ఆలూరు, బలిగెర, మాచర్ల, బిజ్జారం,ఎల్కూరు, మేడికొండ, వెంకటాపురం పెద్ద గ్రామాలను మండలాలుగా ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా గద్వాల అలంపూర్ నియోజకవర్గాల్లో ఎంపీటీసీ స్థానాలను పెంచాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా ధరూర్ మండలంలోని అల్వాల్ పాడు గ్రామాని కూడా మండలంగా ప్రకటించి, గ్రామా అభివృద్ధి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటరాములు, అచ్చన్న గౌడ్, మోహన్ రావు, అతికుర్ రెహ్మాన్, ప్రభాకర్, ఆంజనేయులు, వెంకట్ స్వామి, ఆంజనేయులు. హనుమంతు, టవర్ మక్బూల్, రామకృష్ణ. నరసింహ, రఘునాథ్ రెడ్డి. మరియు వివిధ గ్రామాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



# విద్యార్థులకు సబ్జెక్ట్ మేళా ఎంతో దోహదపడుతుంది

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి17(ప్రభాత ఉదయం)విద్యార్థుల్లో ఆలోచనలు, సృజనాత్మకతను పెంపొందించడంతోపాటు వినూత్న బోధన చేపట్టేందుకు సబ్జెక్ట్ మేళా ఎంతో దోహపడుతుందని నందిన్నె స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు విజయ్ భాస్కర్ అన్నారు. కేటిదొడ్డి మండలం సోంపురం ఎంపీపీఎస్ పాఠశాలలో హెచ్ఎం పల్లవి అధక్షతన సోమవారం ఎంవీఎఫ్ మరియు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో సబ్జెక్ట్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పిల్లలకు నేర్పిస్తే ఏదైనా నేర్చుకోగలరని, పిల్లలలో సృజనాత్మకత మరియు నైపుణ్యాలు కలిగి ఉంటారు అని అన్నారు. ఈ సబ్జెక్టు మేళాలో తెలుగు, గణితం, సామాన్య శాస్త్రము, ఇంగ్లీషు సబ్జెక్టుల వారీగా మూడో తరగతి నుండి ఏడవ తరగతి వరకు పిల్లలు వివిధ రకాలైన టీఎల్ఎం మెటీరియాలను ప్రదర్శించి వాటి గురించి వివరించడం జరిగింది. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సుశీలమ్మ మాట్లాడుతూ... సబ్జెక్టు మేళా కార్యక్రమాల ద్వారా పిల్లలలో ఆలోచన శక్తి పెంచుతుందన్నారు. అదే విధంగా ఈ సబ్జెక్టు మేళా కార్యక్రమానికి పిల్లల తల్లిదండ్రులు హాజరై ప్రదర్శించిన మెటీరియల్ తల్లిదండ్రులు కూడా తిలకించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పిఎఫ్ సభ్యులు భీమేష్, ఎంవీఎఫ్ ప్రాజెక్టు మండల ఇంచార్జ్ కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## హిందూ సామ్రాట్ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలకు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఆహ్వానించిన హిందూ వాహిని ప్రతినిధులు

కొత్తకోట, ఫిబ్రవరి 17(ప్రభాత ఉదయం) ఈ నెల ఫిబ్రవరి 19వ తేదిన..కొత్తకోట హిందువాహిని శాఖ ఆధ్వర్యంలో నిర్వహించె హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలకు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ముఖ్య అతిథిగా హాజరుకావాలని హిందూ వాహిని ప్రతినిధులు సోమవారం కలిసి కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ నన్ను విధిగా చత్రపతి శివాజీ జయంతోత్సవాలకు హాజరవుతానని తెలిపారన్నారు.



# దేవరకద్ర నియోజకవర్గంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

కొత్తకోట, ఫిబ్రవరి 17(ప్రభాత ఉదయం) దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ తొలి ముఖ్య మంత్రి, తెలంగాణ అభివృద్ధి ప్రదాత, తెలంగాణ ఉద్యమకారుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినాన్ని పురస్కరించుకొని కొత్తకోట మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద మొత్తంలో విచ్చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం కొత్తకోట మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మాజీ ఎంపీపీ మౌనిక, మాజీ సి డి సి చైర్మన్ చెన్నకేశవరెడ్డి, మాజీ జెడ్పిటిసి విశ్వేశ్వర్ , సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఆకుల శీను , మూలమల్ల యుగేందర్ రెడ్డి, జగదీష్ ,కొత్తకోట మండలానికి చెందిన బిఆర్ఎస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు, గ్రామ బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్లు,మాజీ ప్రజా ప్రతినిధులు కేసీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి



మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి పంచి పెడుతున్న టిఆర్ఎస్ నాయకులు



కేసీఆర్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్న పార్టీ నాయకులు

### బాసుశ్యామల హన్మంతునాయుడు

### లిఘనంగా మాజీ సీఎం కేసిఆర్ జన్మదిన వేడుకలు

### 1000 మొక్కలు నాటి విషెష్ చెప్పిన బీఆర్ఎస్ నాయకులు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి17(ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర సాధకుడు, రాష్ట్ర జాతిపిత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన వేడుకలను సోమవారం గద్వాల జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. జిల్లా నాయకులు బాసు హన్మంతునాయుడు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా నాయకులు బాసు శ్యామల హన్మంతునాయుడు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో కేసిఆర్ పుట్టిన రోజు సందర్భంగా బీఅర్ఎస్ నాయకులు, శ్రేణులు కేక్ కట్ చేశారు. అనంతరం రక్తదాన శిభిరం ఏర్పాటు చేయడంతో రక్తదాతలు బ్లడ్ డునేట్ చేశారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేశారు.



మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన సందర్భంగా మొక్కలు నాటుతున్న బాసుశ్యామల హన్మంతునాయుడు

అంతకుముందు తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని గ్రీన్ ఇండియా చాలెంజ్ సృష్టికర్త మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా గట్టు మండలం బల్గెర గ్రామంలో అటవీప్రాంతం నందు 1,000 మొక్కలు నాటి కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాసుశ్యామల హన్మంతునాయుడు మాట్లాడుతూ...రైతు బంధువు, హరిత ప్రేమికుడు కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటి వృక్షార్చన ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం సంతోషకరంగా ఉందన్నారు. పదేండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని అన్నారు. కానీ పదేండ్లలో జరిగిన అభివృద్ధి గడిచిన సంవత్సర కాలంలో చాలా నష్టానికి గురవుతుందని విమర్శించారు. తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం కావాలంటే రాబోవు రోజుల్లో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని ఆకాక్షించారు. భగవంతుడి ఆశీర్వాదం తో నిండు నూరేళ్లు చల్లగా, ఆయురోగ్యాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్

కొత్తకోట, ఫిబ్రవరి 17(ప్రభాత ఉదయం) కొత్తకోట పీహెచ్ సీ లో ప్రజలకు మెరుగైన టీసేవలందించి ప్రజల వైద్య ఖర్చులను తగ్గించాలని మదనపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ అన్నారు. సోమవారం కొత్తకోటకు కొత్తగా నియమింపబడి వచ్చిన డాక్టర్ శ్రావణి ని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మేస్త్రి శ్రీనువాసులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ పి ప్రశాంత్, మాట్లాడుతూ... ఫీల్డ్ లెవల్ లో ఆశాలు,ఏఎన్ఎంలు,హెల్త్ సూపర్ వైజర్లు ప్రజలకు ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించి ఎప్పటికప్పుడు పేషెంట్లు ఆరోగ్యం పై అవగాహన కల్పించాలని,అదే విధంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 2007లో ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ పథకం వైద్యరంగంలో అనేక విప్లవాత్మక మార్పులు నిరుపేద ప్రజల ఆరోగ్య పథకం ద్వారా ఆరోగ్య భద్రత కల్పించడం పై ఇప్పుడు రాష్ట ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ.5 లక్షల నుండి రూ.10 లక్షల వరకు పెంచిందని కావున వాటి పైన అవగాహన కల్పించాలని డాక్టర్ ను , సిబ్బిందిని కోరడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ గొల్ల బాబు,వేముల శ్రీనివాస్ రెడ్డి, బోయెజ్, కృష్ణారెడ్డి, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, సలీం ఖాన్, రామ్మోహన్ రెడ్డి, మోహన్ రెడ్డి, మిషేక్, రవీందర్ రెడ్డి, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ సంతోష్‌కు చెక్కు అందజేస్తున్న లక్ష్మీకాంతారెడ్డి

# సీఎం సహాయనిధికి విరాళం అందజేత

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17(ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళంగా లక్ష రూపాయలు అందజేసిన గోరంట్ల లక్ష్మికాంతా రెడ్డి ని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అభినందించారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ నందు వడ్డేపల్లి మండలం కోయిల దిన్నె గ్రామానికి చెందిన గోరంట్ల లక్ష్మికాంతా రెడ్డి రైతు విశ్రాంత ఉపాధ్యాయులుగా, సమాజ సేవకు అంకితమై, అపారమైన నిబద్ధతను ప్రదర్శించారు. రైతు భరోసా పథకం ద్వారా తన బ్యాంకు ఖాతాలో జమ అయిన రూ. 95,400కి అదనంగా స్వంతంగా జోడించిన మొత్తం, మొత్తం రూ. 1,00,000ను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళంగా అందజేసి తన సేవా భావాన్ని చాటుకున్నారు. సంక్షేమ పథకాల ప్రయోజనాన్ని ఇతరులకు చేరువ చేయడం గొప్ప ఉదాహరణ. లక్ష్మీకాంతారెడ్డి సేవా స్ఫూర్తి అందరికీ ప్రేరణగా నిలవాలని అన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల డబ్బులను నేరుగా లబ్ధిదారుల ఖాతాలోనే జమ చేస్తాం

### రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండి.వీపీ గౌతమ్

కొత్తకోట, ఫిబ్రవరి 17(ప్రభాత ఉదయం) ఇందిరమ్మ ఇండ్ల డబ్బులను నేరుగా లబ్ధిదారుల ఖాతాలోనే జమ చేస్తామని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండి వీపీ గౌతమ్ అన్నారు. కొత్తకోట మండలం రామనాథపురం గ్రామంలో సోమవారం రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండి వీపీ గౌతమ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, గ్రామంలో పర్యటించారు. రాష్ట్ర ప్రభుత్వం రామనాథపురం గ్రామాన్ని మోడల్ గ్రామంగా ఎంపిక చేసి మొదటి విడతలో 69 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని. వాటికి సంబంధించిన పూర్తి వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి హౌసింగ్ కార్పొరేషన్ ఎండి నేరుగా గ్రామాన్ని ఈ సందర్భంగా సందర్శించారు. లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ పంచాయతీ భవనంలో లబ్ధిదారులతో నిర్వహించిన సమావేశంలో హౌసింగ్ కార్పొరేషన్ ఎండి మాట్లాడుతూ. నాలుగు విడతల్లో ఇందిరమ్మ ఇల్లు డబ్బులను నేరుగా లబ్ధిదారుల ఖాతల్లోని జమ చేస్తామని ఇందిరమ్మ ఇల్లు మంజూరైన 69 మంది లబ్ధిదారులు వెంటనే నిర్మాణం పనులు ప్రారంభించాలని సూచించారు. ఇంటి నిర్మాణాన్ని కనీసం 400 చదరపు అడుగుల్లో చేపట్టాలని , నిర్మాణంలో నాణ్యత పాటించాలని ఆయన చెప్పారు. దళారులకు డబ్బులు ఇవ్వద్దని లబ్ధిదారులకు సూచించారు. ప్రభుత్వం రూ . 5 లక్షలతో ఇంటి నిర్మాణాన్ని ఎలా చేపట్టాలని ఆలోచనతో ప్రతి మండల కేంద్రంలో మోడల్ హౌసింగ్ నిర్మాణం చేపట్టామని ఆయన అన్నారు. ఇంటి నిర్మాణానికి సంబంధించిన ఎలాంటి ఆంక్షలు లేవని కొత్త నిర్మాణం అయి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ సి ఈ చైతన్య, ఎస్ ఈ భాస్కర్ రెడ్డి, పి.డి. సి. సంగప్ప, డి.ఈ . వీటోబా, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో చెన్నమ్మ, అధికారులు పాల్గొన్నారు.



కలెక్టర్ సంతోష్‌కు తన సమస్యను వివరిస్తున్న మహిళ

# ప్రజల నుంచి స్వీకరించిన సమస్యలు అధికారులు సత్వరమే పరిష్కరించాలి: కలెక్టర్ సంతోష్

### ప్రజావాణికి 28 ఫిర్యాదులు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17(ప్రభాత ఉదయం) గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17(ప్రభాత ఉదయం)ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. యం.సంతోష్ అధికారులకు సూచించారు. కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 28 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను పరిష్కరించాలని విన్నవిస్తూ అర్జీలను జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు,ఆర్డీఓ శ్రీనివాస రావు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608